సాక్షి
తిరుపతి
ఆదివారం । 12 । ఫిబ్రవరి । 2023



తిరుపతి బులియన్

బంగారం :

24 క్యారెట్లు 10 గ్రాములు	రూ.58,930
22 క్యారెట్లు ఒక గ్రాము	రూ.5,264

వెండి:

హోల్‌సేల్ ధర (కిలో)	రూ.68,800
రిటైల్ వెండి గ్రాము	రూ.70.80



	గరిష్టం	కనిష్టం
తిరుపతి	36	18
చిత్తూరు	35	17
తిరుమల	31	15
గూడూరు	34	19
నగరి	33	18



కిక్కిరిసిన కాణిపాకం

కాణిపాకం(యాదమరి): కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో శనివారం ఉదయం నుంచి భక్తులతో కిటకిటలాడింది. క్యూలన్నీ భక్తులతో నిండిపోయాయి.



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

తిరుపతి జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 80999 99977 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
సూళ్ళూరు పేట	రూ. 670/-	చంద్రగిరి	రూ. 880/-
గూడూరు	రూ. 670/-	శ్రీకాళహస్తి	రూ. 605/-
వెంకటగిరి	రూ. 850/-	సత్యవేడు	రూ. 605/-
తిరుపతి	రూ. 845/-		

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

న్యూస్‌రీల్

నేత్రపర్వంగా శ్రీవారి కల్యాణం



పెంచలకోనలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

రాపూరు: పెంచలకోనలో శనివారం దేవదేవేరుల కల్యాణాన్ని కనులపండుగా నిర్వహించారు. ముందుగా శ్రీపెనుశిల లక్ష్మీనరసింహ స్వామి, ఆదిలక్ష్మీదేవి, చెంచులక్ష్మీదేవి ఉత్సవ విగ్రహాలకు విశేష అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి,అమ్మవార్ల కల్యాణాన్ని జరిపించారు. సాయంత్రం ఊంజల్ సేవ నేత్రపర్వంగా సాగింది.

13 వరకు ఎమ్మెల్సీ ఓటు నమోదుకు అవకాశం

చిత్తూరు కలెక్టరేట్ : గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు నమోదుకు ఈనెల 13 వరకు అవకాశం ఉంటుందని డీఆర్‌ఓ రాజశేఖర్ వెల్లడించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఓటు హక్కు కల్పించనున్నట్టు తెలిపారు.

రేపటి నుంచి శిల్పకళా ప్రదర్శన

తిరుపతి అలిపిరి: అలిపిరి సమీపంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర సంప్రదాయ ఆలయ నిర్మాణ శిల్ప శిక్షణ సంస్థ(శిల్పకళాశాల)లో సోమవారం నుంచి 15వ తేదీ వరకు శిల్పకళా ప్రదర్శన, అమ్మకాలు నిర్వహించనున్నట్లు టీటీడీ ఓ ప్రకటనలో తెలిపింది. సోమవారం ఉదయం 10.30 గంటలకు టీటీడీ ఈఓ ధర్మారెడ్డి ప్రదర్శన శాలను ప్రారంభిస్తారని పేర్కొంది. ఈ ప్రదర్శన ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఉంటుందని వెల్లడించింది. శిల్ప కళాకారుల నైపుణ్యాన్ని మరింత పెంపొందించడంతోపాటు వారు తయారు చేసిన శిలాలకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తేవాలనే ఉద్దేశంతో ఏటా మూడు సార్లు శిల్పకళా ప్రదర్శన నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిపింది.

36,717 కేసుల పరిష్కారం

చిత్తూరు అర్బన్: జిల్లాలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 36,717 కేసులు పరిష్కరించినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావ్ తెలిపారు. తిరుపతిలో 9,823, వాల్మీకిపురంలో 244, శ్రీకాళహస్తిలో 450, తంబళ్లపల్లిలో 202, సత్యవేడు 46, పుత్తూరు 731, పీలేరు 280, పుంగనూరు 246, పలమనేరు 1,1732, పాకాల 205, చిత్తూరు 1,681, మదనపల్లి 977, కుప్పం 454 కేసులు పరిష్కారమైనట్లు వెల్లడించారు. క్రిమినల్ కేసులు 335, పీఎల్‌పీ కేసులు 270 కేసులు పరిష్కారమయ్యాయన్నారు.

డ్రోన్ వ్యవసాయం

కాలం మారుతున్న కొద్దీ వ్యవసాయం సరికొత్త పుంతలు తొక్కుతోంది. నాటుకుపోయిన పాత పద్ధతుల నుంచి రైతాంగం ఇప్పుడిప్పుడే బయటపడుతోంది. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ఆధునిక వ్యవసాయం వైపు దూసుకుపోతోంది. ఇందులో భాగంగానే డ్రోన్ల సాయంతో క్రిమిసంహారక మందులు పిచికారీ చేయడానికి మొగ్గుచూపుతోంది. దీనిద్వారా ఖర్చుతోపాటు, సమయం భారీగా ఆదా చేసుకోవచ్చని భావిస్తోంది. రసాయన మందులు కూడా పంట మొత్తం సమగ్రంగా పడడంతో అనతికాలంలోనే చీడపీడల నుంచి బయటపడుతున్నట్టు వెల్లడిస్తోంది. ఆశించిన ఫలితాలు రావడంతో డ్రోన్ల వ్యవసాయంపై భారత వ్యవసాయ పరిశోధన మండలి ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం విస్తృత అవగాహన సదస్సులు నిర్వహిస్తోంది.



మామిడి చెట్లపై డ్రోన్‌తో పిచికారీ

- మందుల పిచికారీకి డ్రోన్ అత్యుత్తమం
- పొలమంతా సమగ్రంగా స్ప్రేచేసే ఆస్కారం
- భారీగా తగ్గుతున్న పెట్టుబడి వ్యయం
- ఒక్కో డ్రోన్‌పై 40–50 శాతం సబ్సిడీ అందిస్తున్న ప్రభుత్వం
- ఆధునిక వ్యవసాయం వైపు మొగ్గుచూపుతున్న రైతాంగం
- విస్తృతంగా అవగాహన కల్పిస్తున్న కృషి విజ్ఞాన కేంద్రం

యెండ్లూరి మోహన్–తిరుపతి డెస్క్

ఆధునిక పరికరాలు రైతుకు ఉపశమనం కలిగిస్తున్నాయి. పొలం దున్నకం మొదలు.. పంట చేతికొచ్చే వరకు అన్నీ యంత్రాలతో పండించేలా కొత్త ఆవిష్కరణలు వస్తున్నాయి. ముఖ్యంగా క్రిమి సంహారక మందులు పిచికారీ చేయడానికి సరికొత్త రీతిలో డ్రోన్లు వచ్చి చేరాయి. ఇవి గంటకు 8 ఎకరాలకుపైగా పిచికారీ చేసేలా శాస్త్రవేత్తలు రూపొందించారు. సాధారణంగా వినియోగించే మందులకంటే 60 శాతం మందును కలిపితే సరిపోతుంది. పంటపై పిచికారీ చేస్తున్న క్రమంలో క్రిమికీటకాలు అస్సలు మిగలవు. డ్రోన్ ద్వారా పిచికారీ చేయడంలో సత్ఫలితాలు వచ్చి పంట దిట్టంగా పెరుగుతుంది. కాలానుగుణంగా గ్రామీణ ప్రాంత రైతులకు డ్రోన్ స్ప్రేయర్ ఆవశ్యకంపై రాస్ కృషి విజ్ఞాన కేంద్రం విస్తృతంగా అవగాహన కల్పిస్తోంది.

కేంద్రం ఎంపిక చేసిన పైలెట్ ప్రాజెక్టు

మన దేశంలో 734 కృషి విజ్ఞాన కేంద్రాలు ఉన్నాయి. ఇందులో డ్రోన్ స్ప్రేయర్లపై రైతాంగాన్ని చైతన్యపరచాలనే ఉద్దేశంతో భారత వ్యవసాయ పరిశోధన మండలి 100 కృషి విజ్ఞాన కేంద్రాలను ఎంపిక చేసింది. అందులో రాష్ట్రంలో 2 కేంద్రాలకు ఈ పైలెట్ ప్రాజెక్టును అప్పగించింది. వాటిలో ఉమ్మడి చిత్తూరు జిల్లా, కర్నూలు జిల్లా బనగానపల్లి కృషి విజ్ఞాన కేంద్రాలు ఉన్నాయి.



డ్రోన్‌తో పిచికారీపై రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

మొదట 625 ఎకరాల్లో మందులు పిచికారీ

ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా 625 ఎకరాలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని డ్రోన్ స్ప్రేపై రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. తిరుపతి కృషి విజ్ఞాన కేంద్రం పరిధిలోని 12 మండలాల్లో సుమారు 400 మంది రైతులకు ఈ విధానంపై అవగాహన కల్పించారు.

వృథా..లేదు వృథ

డ్రోన్‌స్ప్రే విధానం ద్వారా పిచికారీ చేసే మందులు, ఎరువులు వృథా కావు. సాధారణంగా డ్రోన్ స్ప్రే ద్వారా వరి, చెరకు, మామిడి, వేరుశనగ, పెసర, కంది, పొద్దుతిరుగుడు, మిరప, లెమన్‌గ్రాస్ వంటి పంటల్లో డ్రోన్ స్ప్రే వాడకం జరుగుతోంది. ఎత్తయిన మామిడి చెట్లకు డ్రోన్ స్ప్రే అత్యుత్తమం. శ్రమ, ఖర్చు రెండూ తగ్గుతాయి.

తక్కువ ఖర్చు.. సమయం ఆదా

సాధారణంగా ఎకరం వరికి సుమారు 200 లీటర్ల మందు ద్రావణాన్ని పిచికారీ చేసేవారు. డ్రోన్ ద్వారా అయితే 10 లీటర్ల మందు సరిపోతుందని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఎకరా పంటకు 6 నుంచి 10 నిమిషాల లోపు పిచికారీ పూర్తి చేయొచ్చు. దీనికితోడు రెండు రోజుల్లోనే పంటలో చీడపీడలను పూర్తిగా తొలగించవచ్చు.

రాయితీపై డ్రోన్ స్ప్రేయర్లు

గ్రామీణ నిరుద్యోగులకు ఉపాధి కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం డ్రోన్ స్ప్రేయర్ల కొనుగోలుకు ప్రోత్సాహకం అందిస్తోంది. దాదాపు రూ.10 లక్షల విలువైన డ్రోన్‌కు రాష్ట్ర ప్రభుత్వం 40 నుంచి 50 శాతం రాయితీ అందిస్తోంది.

పాత పద్ధతులకు స్వస్తి.. కొత్త పద్ధతులకు నాంది

గతంలో డ్రమ్‌లాంటి ఓ డబ్బాలో నింపిన రసాయన నీటిని భుజానికెత్తుకుని పంటపై స్ప్రే చేసేవారు. తర్వాత ఫుట్ స్ప్రేయర్లు వచ్చాయి. అనంతరం వివిధ రకాల హ్యాండ్ స్ప్రేయర్లు మార్కెట్‌లో అందుబాటులోకి వచ్చాయి. వీటన్నింటికీ కూలీలు, ఖర్చుతోపాటు రసాయన మందులు సైతం అధికంగా వెచ్చించాల్సి వచ్చేది. తీవ్ర వ్యయప్రయాసలతోపాటు రసాయనాల గాలి పీల్చడం వల్ల రైతులు అనారోగ్యం పాలయ్యేవారు. ఇలాంటి పరిస్థితుల్లో రాస్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు పరిచయం చేసిన డ్రోన్ స్ప్రే పద్ధతి వీటన్నింటికీ స్వస్తి పలుకుతోందని రైతులు భావిస్తున్నారు.



వేరుశనగ పంటపై పిచికారీ చేస్తున్న డ్రోన్



అందుకే నూతన ఆవిష్కరణలు



అధిక పెట్టుబడుల నుంచి రైతాంగానికి ఉపశమనం కల్పించే ప్రయత్నాల్లో భాగంగా నూతన ఆవిష్కరణలు అందుబాటులోకి తీసుకువస్తున్నాం. రసాయనాల ఖర్చు, సమయాన్ని ఆదా చేయడంతో పాటు సులువుగా పంటలకు క్రిమి సంహారక మందులు పిచికారీ చేసే డ్రోన్ స్ప్రేపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 500 ఎకరాల్లో డ్రోన్ ద్వారా మందులు పిచికారీ చేసి ఫలితాలు రాబట్టాం. ఐదారుగురు రైతులు గ్రూపుగా ఏర్పడి సబ్సిడీ ద్వారా డ్రోన్ పొందవచ్చు. తద్వారా ఇతర రైతులకు బాడుగ ప్రాతిపదికన అందించి పెట్టుబడి వ్యయాన్ని భర్తీ చేసుకోవచ్చు.
– శ్రీనివాసులు, శాస్త్రవేత్త, రాస్ కృషి విజ్ఞాన కేంద్రం

డ్రోన్‌తో సత్ఫలితాలు



ఇటీవల రాస్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డ్రోన్‌తో రసాయన మందులు పిచికారీ చేశారు. రసాయనం తక్కువ మోతాదులో అవసరమవుతోంది. చాలా సమయం కలిసొస్తోంది. చుట్టూ ఉన్న పదిమంది రైతుల పొలాల్లో ఒకేసారి మందులు పిచికారీ చేసుకునే వీలు కలుగుతోంది. వ్యవసాయశాఖ ద్వారా డ్రోన్ అందుబాటులోకి తీసుకొచ్చి బాడుగ ప్రాతిపదికన అందుబాటులోకి తెస్తే చాలా ఉపయోగంగా ఉంటుంది.
– మధుసూదన్‌రెడ్డి, రైతు, గాజులమండ్యం, రేణిగుంట మండలం

ప్రభుత్వ ప్రోత్సాహం



ఐదుగురు రైతులు ఒక గ్రూపుగా ఏర్పడితే వారికి డ్రోన్ కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం రాయితీ అందిస్తుంది. అయితే ఆ గ్రూపులో ఒకరైనా కనీసం ఇంటర్మీడియెట్ చదివి ఉండాలి. అగ్రికల్చర్ డిగ్రీ లేదా డిప్లొమా చదివిన ఓ వ్యక్తితో కలసి ఐదుగురు గ్రూపుగా ఏర్పడితే వారికి 50శాతం రాయితీ కల్పిస్తుంది. ఈ గ్రూపుల్లోని ఒకరికి నెల రోజుల పాటు ప్రభుత్వం తరపున శిక్షణ ఇస్తారు. శిక్షణ పొందే వ్యక్తికి పాస్‌పోర్టు కూడా ఉండాలి. భవిష్యత్‌లో ఇతర దేశాల్లో పంటల సాగు వివరాలు తెలుసుకోవడానికి వీలుంటుంది.
– ప్రసాదరావు, తిరుపతి జిల్లా వ్యవసాయ అధికారి

మహాశివరాత్రికి శ్రీకాళహస్తి ముస్తాబు



మహాశివరాత్రి వెలుగులు : ఆలయం వద్ద ఆకట్టుకుంటున్న విద్యుత్ వెలుగులు

సాక్షి, తిరుపతి: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీకాళహస్తి పట్టణం సర్వాంగసుందరంగా ముస్తాబవుతోంది. ఈ నెల 13 నుంచి 26వ తేదీ వరకు ముక్కంటి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఇందులో భాగంగా ఆలయంలో రంగురంగుల ముగ్గులతో పాటు గోపురాలకు రంగులు వేశారు. ఆలయ ప్రాకారంతో పాటు పట్టణ వ్యాప్తంగా విద్యుత్ దీపాలంకరణలు చేస్తున్నారు. పట్టణమంతా అరటిచెట్లు, మామిడాకులతో పచ్చతోరణాలు, కాషాయం రంగు ఓంకారం జెండాలు రెపరెపలాడుతున్నాయి. చతుర్మాడ వీధుల్లో పెండ్లిమండపం, భేరివారి మండపం, దేవాంగ మండపం, బియ్యపు కృష్ణారెడ్డి మండపాల వద్ద పందిళ్లు వేశారు. ఆలయ పరిసరాల్లో భక్తులు సేదతీరేందుకు షెడ్లు, సాంస్కృతిక కార్యక్రమాలకు ధూర్జటి కళాప్రాంగణం రూపుదిద్దుకున్నాయి. భక్తకన్నప్ప వంతెన, రామసేతు వంతెనపై విద్యుత్ దీపాలంకరణలు చేశారు. సన్నిధివీధిలో కైలాసం దృశ్యాన్ని ఆవిష్కరించేలా సెట్టింగ్ పనులు జోరుగా సాగుతున్నాయి. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఆలయ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఈఓ సాగర్‌బాబు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.



ముస్తాబవుతున్న కైలాసం సెట్టింగ్

మంచి అలవాట్లతోనే ఆరోగ్యం



టీటీడీ ఉద్యోగుల శిక్షణ కార్యక్రమంలో పాకెట్ బుక్‌ను ఆవిష్కరిస్తున్న టీటీడీ ఈఓ, జేఈఓ, స్విమ్స్ డైరెక్టర్ తదితరులు



శిక్షణ తరగతులకు పెద్ద ఎత్తున హాజరైన టీటీడీ ఉద్యోగులు

తిరుపతి కల్చరల్ : జీవన విధానంలో ఎదురయ్యే ఆరోగ్య ఇబ్బందులపై అవగాహన ఉంటే జబ్బుల బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చని టీటీడీ ఈఓ ఏవీ ధర్మారెడ్డి తెలిపారు. శ్వేత ఆధ్వర్యంలో టీటీడీ పురుష ఉద్యోగులకు మూడు రోజుల పాటు నిర్వహించే జీవనశైలి రుగ్మతలపై అవగాహన కార్యక్రమం శనివారం మహతి ఆడిటోరియంలో ప్రారంభమైంది. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. స్థూలకాయం వల్ల షుగర్, గుండె సమస్యలు ఎక్కువగా వస్తున్నాయన్నారు. రోజుకు 8 గంటల నిద్ర, ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామం, యోగా, ధ్యానం లాంటి అలవాట్లతో ఇలాంటి వ్యాధులు రాకుండా నివారించవచ్చని చెప్పారు. జబ్బు లక్షణాలు కనిపించిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు. జేఈఓ సదాభార్గవి మాట్లాడుతూ వివిధ వ్యాధులకు వైద్యం అందించే ప్రముఖ నిపుణులతో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ వెంగమ్మ మాట్లాడుతూ 15 సంవత్సరాల వయసు దాటినప్పటి నుండే వ్యాధుల పట్ల అవగాహన కల్పించుకోవాలని చెప్పారు. మంచి నిద్ర, ఆహారం, వ్యాయామం వల్ల అనేక వ్యాధులను దూరంగా ఉంచుకోవచ్చని తెలిపారు. గురక వల్ల గుండె, మెదడుకు సంబంధించిన వ్యాధులు వస్తున్నాయన్నారు. శ్రీ పద్మావతి చిన్నపిల్లల ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథరెడ్డి మాట్లాడుతూ ముందు జాగ్రత్త, సరైన సమయంలో చికిత్స తీసుకోవడం వల్ల అనారోగ్యం బారినపడకుండా రక్షించుకోవచ్చన్నారు. శ్వేత డైరెక్టర్ ప్రశాంతి శ్వేత కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా జీవనశైలి రుగ్మతలపై ముద్రించిన పాకెట్ పుస్తకాన్ని వారు ఆవిష్కరించారు. అత్యధిక షుగర్ లెవల్స్ తో బాధపడుతున్న ఉద్యోగులకు కిట్స్ పంపిణీ చేశారు.



ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాధాన్యత ఓటే కీలకం


ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఆర్వో వెంకటేశ్వర్, డీఆర్వో రాజశేఖర్

చిత్తూరు కలెక్టరేట్: ఉమ్మడి ప్రకాశం–నెల్లూరు–చిత్తూరు ఎమ్మెల్సీ నియోజకవర్గానికి గ్రాడ్యుయేట్, టీచర్ల స్థానాలకు ఈ నెల 27వ తేదీ నాటికి బరిలో ఎంత మంది ఉంటారన్న విషయం వెల్లడి కానుంది. ఆ తర్వాత బరిలో నిలిచే అభ్యర్థులందరి పేర్లతో పాటు, నోటాతో కలిపి ఎన్నికలకు బ్యాలెట్‌ను సిద్ధం చేయనున్నారు. ఈ సారి న్యూస్ పేపర్ పరిమాణంలో బ్యాలెట్ పేపర్ ఉంటుందని అధికారులు వెల్లడిస్తున్నారు.

ప్రాధాన్యత ఓటు తప్పనిసరి

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాధాన్యత ఓటు తప్పనిసరి. మొదటి ప్రాధాన్యత ఓటును కచ్చితంగా వేయాలి. ఆ తర్వాత బరిలో నిలిచిన అభ్యర్థుల సంఖ్య వరకు ప్రాధాన్యత క్రమంలో సూచించవచ్చు. ఒక అభ్యర్థికి ఒక్క ప్రాధాన్యత ఓటును మాత్రమే వేయాల్సి ఉంటుంది. ఒకరి కంటే ఎక్కువమందికి '1' అని వేస్తే ఆ ఓటు చెల్లదు. ఈ ఎన్నికల్లో నోటా అవకాశాన్ని కూడా కల్పించారు.



నిబంధనల ప్రకారం కసరత్తు

ఎన్నికల నిబంధనల ప్రకారం కసరత్తు చేస్తున్నాం. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. ఎన్నికల సంఘం జారీచేసిన షెడ్యూల్ ను అనుసరించి కసరత్తు చేయడం జరుగుతోంది. – హరినారాయణన్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్

11వ తేదీ వరకు ఎమ్మెల్సీ ఓటర్ల వివరాలు

జిల్లా	గ్రాడ్యుయేట్ ఓటర్లు	టీచర్ ఓటర్లు
అన్నమయ్య	23,704	1,723
బాపట్ల	26,372	1,728
చిత్తూరు	54,237	3,545
నెల్లూరు	1,09,015	7,993
ప్రకాశం	82,189	5,712
తిరుపతి	87,544	6,187
మొత్తం ఓటర్లు	3,83,061	26,888

MARG CHINMAYA VIDYALAYA SR.SEC SCHOOL, TIRUPATI
AFFILIATION NO: 130370
PANNERU KALAVA ROAD, KOTRAMANGALAM, TIRUCHANOOR BY-PASS ROAD, TIRUPATI. Contact no: 7995813624, 8332958674
TEACHERS WANTED
Trained Post Graduate and Graduate Teachers with B.Ed. (to teach CBSE Curriculum) for the following subjects.
★ Economics ★ Social ★ English
★ Yoga (Part-time) ★ KG Teachers
Send your Resume to the mail id: chinmayavidyalayatpt2@gmail.com.

దేవతలారా రండి..

మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం చంద్రగిరిలోని శ్రీకల్యాణ వెంకన్న, తిరుపతిలోని కపిలేశ్వరస్వామి, నాగలాపురం మండలం, సురుటుపల్లెలోని పళ్లికొండేశ్వర స్వామి ఆలయాల్లో ధ్వజారోహణ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. – తిరుపతి కల్చరల్ / చంద్రగిరి / పిచ్చాటూరు


పెద్ద శేషవాహనంపై విహరిస్తున్న కల్యాణ వెంకన్న


ధ్వజారోహణం


ప్రత్యేక అలంకరణలో కపిలేశ్వర స్వామి


మంగళాదేవి సమేత పళ్లికొండేశ్వరస్వామి


ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

గ్రామ గ్రామాన జననీరాజనం

- మూడు నెలల్లో మండలాన్ని చుట్టేసిన యువనేత మోహిత్‌రెడ్డి
- తిరుపతి రూరల్‌లో ముగిసిన గడప గడపకు మహా పాదయాత్ర
- 34 పంచాయతీలు.. 37 సచివాలయాలు.. 67,756 ఇళ్లు తిరిగిన ఎంపీపీ
- రక్తదానం చేసిన యువత


గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తున్న ఎంపీపీ మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: లేలేత వయస్సు.. విదేశాల్లో చదువుకుని వచ్చిన సుకుమారత్వం.. చిన్న వయస్సులోనే పెద్ద బాధ్యత.. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను గడప గడపకు తీసుకెళ్లి వాటిని వివరించేందుకు వందలాది గ్రామాలకు కాలి నడకన ప్రయాణం. వర్షాలను వెరవకుండా.. చలికి బెదరకుండా.. మాడును కాల్చుతున్న ఎండను లెక్కచేయకుండా 34 పంచాయతీలకు వెళ్లి 37 సచివాలయాల పరిధిలో 197 గ్రామాల్లోని 67,756 ఇళ్లను సందర్శించిన ఆ యువనేత ఎవరో కాదు తిరుపతి రూరల్ మండల పరిషత్ అధ్యక్షుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి. మూడు నెలల కాలంలో మండలంలోని అన్ని గడపలకు వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, అందించిన సంక్షేమాన్ని వివరించారు. శనివారం సాయంత్రం సొంత గ్రామం తుమ్మలగుంటలో జరిగిన గడప గడపకు పాదయాత్రతో ఈ బృహత్తర కార్యక్రమం మండలంలో ముగిసింది.

గ్రామ గ్రామాన బ్రహ్మరథం

గడప గడపకు మహాపాదయాత్ర పేరుతో రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి గత అక్టోబర్ 8న పాదయాత్రను ప్రారంభించారు. డిప్యూటీ సీఎం నారాయణస్వామి, రాజంపేట, తిరుపతి, చిత్తూరు ఎంపీలు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, డాక్టర్ గురుమూర్తి, రెడ్డెప్ప, తిరుపతి, చంద్రగిరి ఎమ్మెల్యేలు భూమన కరుణాకరరెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి హాజరై యువనేతను ఆశీర్వదించారు. రూరల్ మండలం తిరుమలనగర్ పంచాయతీ నుంచి ప్రారంభమైన ఈ పాదయాత్ర మూడు నెలల పాటు కొనసాగి 37 సచివాలయాల పరిధిలో మొత్తం 67,756 ఇళ్లను సందర్శించారు. లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను వివరిస్తూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని కోరుతూ.. యాత్ర కొనసాగింది. గ్రామ గ్రామాన ప్రజలు మోహిత్‌రెడ్డికి బ్రహ్మరథం పట్టారు.

రక్తదానం చేసిన యువత

తిరుపతి రూరల్ మండలంలో విజయవంతంగా పాదయాత్రను పూర్తిచేసుకున్న సందర్భంగా వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొడ్ల కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో యువత శనివారం తుమ్మలగుంటలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. కరుణాకర్‌రెడ్డితో పాటు 52 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ శిబిరాన్ని సందర్శించిన మోహిత్‌రెడ్డి రక్తదానం చేసిన యువతను అభినందించారు. వారికి జ్యూస్‌లను అందించారు.


రక్తదానం చేస్తున్న యువతను అభినందిస్తున్న ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

పనుల అడ్డగింతపై విచారణ


పక్షుల కేంద్రంలోకి వచ్చే తెలుగు గంగ కాలువను పరిశీలిస్తున్న డీఎఫ్‌ఓ

దొరవారిసత్రం: నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రంలో చేపట్టిన పనులను రైతులు అడ్డుకోవాడంపై శనివారం సూళ్లూరుపేట సబ్‌డివిజన్ డీఎఫ్‌ఓ శామ్యూల్ విచారణ చేపట్టారు. పక్షుల కేంద్రం అభివృద్ధిలో భాగంగా అటవీ ప్రాంతంలో వేసవి సమయంలో జింకల తాగు నీటి సౌకర్యార్థం ఓ గుంటను తీసేందుకు స్థానిక వన్యప్రాణి విభాగం అధికారులు చర్యలు చేపట్టారు. ఈ పనులను రెండు రోజుల కిందట నేలపట్టు గ్రామానికి చెందిన పలువురు రైతులు అడ్డుకోగా.. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కేంద్రంలోని చెరువులకు వర్షపునీరు సక్రమంగా రావనే ఉద్దేశంతో రైతులు ఆందోళన వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న డీఎఫ్‌ఓ పక్షుల కేంద్రాన్ని సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పక్షుల కేంద్రంలోని తెలుగు గంగ కాలువను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి చెరువుల్లోకి సాగునీరు వచ్చేలా చూడాలని రైతులు సూచించారు. ఆయన వెంట ఎఫ్‌ఆర్‌ఓ వరప్రసాద్, ఎఫ్‌ఎస్‌ఓ బాలయ్య ఉన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Automobiles

AUTOMOBILES

VEHICLE FOR SALE

■ MuraliCars:i20-13,11,Swift-13,11,10,09, DIZAIR-10,Vista-12,11,10,EECO-12,11, ALTO-08,Bolero-12,IndigoCS-09,08, Maruti 800-08,05.0877-2239079, 9849244563.

Education

■ తిరుపతిలో ఉచిత R & AC ట్రైనింగ్ కోర్స్ age 18 to 35, Q: 8th పాస్/ఫెయిల్ మొత్తం సీట్స్ 30, కోర్స్ 30 రోజులు కోర్స్ ప్రారంభం 15.2.23, కోర్స్ పూర్తి చేసుకొనవారికి గుర్తింపు పొందిన సంస్థచే సర్టిఫికేట్ ఇవ్వబడును. ఆసక్తికలవారు సంప్ర. సాయి రాధాకృష్ణ ఎడ్యుకేషనల్ సొసైటీ, తిరుపతి సంప్ర: 9550315713, 9391644227.

DIRECT FINAL YEAR

■Last Chance:10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA,Regular/lateral entry.9381287629

DISTANCE EDUCATION

■BA,B.Com,Gen/CS, B.Sc(All), M.Sc (All), MA (All), M.Sc (CS), Diploma, B.Tech,M.Tech &Paramedical Distance /Regular/Online Prog. ✆ 9494873721.

Real Estate

FLAT FOR SALE

■తిరుపతి పద్మావతి కళ్యాణమండపం ప్రక్కన నారాయణపురంలో2BHK(1524Sqft) ఈస్ట్ ఫేస్ గల ఫ్లాట్ కబోర్డ్స్, ఇంటీరియర్‌తో కలిపి(57 లక్షలు)కార్‌పార్కింగ్. 9849612865, 9849612865.

■2BHK & 3 BHK Flat for Sale in GO's Colony, Upadhyaya Nagar, Near Vaikuntapuram Arch, ✆ 86394 24003, 98664 09253.

■కపిలతీర్థంకు అతి సమీపంలో తిరుపతి NGO's కాలనీలో New Appartment లో 2 BHK Flats అమ్మకానికి కలవు. (No Brokers Pls) సంప్ర: 630 461 0041.

HOUSE FOR SALE

■ చిగురువాడలో నూతనంగా నిర్మిస్తున్న 36x45=45 అం.లు గల విస్తీర్ణంగల వెస్ట్‌ఫేస్ తుడా అప్రూవల్ గల ఇల్లు అమ్మబడును. లోన్ సౌకర్యం కలదు. ✆ 99084 23334.

■ముత్యాలరెడ్డి నందు 60 అంకణములలో విలాసవంతమైన ఉత్తరముఖం గల 3 బెడ్ రూమ్స్ ఇల్లు అమ్మబడును. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. తిరుచానూర్ నందు లక్ష్మి ఎన్‌క్లేవ్ ప్యాక్టరీ ప్రక్కన 25.5 అంకణములలో 2 BHK పడమర ముఖం గల 2 బెడ్‌రూమ్స్ ఇల్లు అమ్మబడును. బ్యాంకులోన్ సౌకర్యం కలదు. భేరివీధి శీనయ్య మెస్‌కు ఎదురుగా (9x47) 12.5 అంకణములు తూర్పు ముఖంగల 3 అంతస్తుల బిల్డింగ్ అమ్మబడును. బ్యాంక్‌లోన్ సౌకర్యం కలదు. ✆ 9393600112, 9393834938.

■అంకుర హాస్పిటల్ దగ్గర,కొరమేను గుంట, తిరుపతి,2 BHK 1200 Sft ఈస్ట్ ఫేసింగ్, కార్ పార్కింగ్, తుడా అప్రూవల్ గల న్యూ ఇండిపెండెంట్ ఇల్లు అమ్మబడును.9849959305, 9052674774.

■తిరుపతి, కొర్లగుంట శ్రీవారి హైస్కూల్ దగ్గర 16x57=25.5 అం. పడమర ముఖంగల ఇల్లు అమ్మకమునకు కలదు. ధర: 62 లక్షలు, ✆ 94402 44853.

LAND FOR SALE

■ Besides Dollars Devine Club, Near Renigunta Junction 0.30 & 0.05 Cents Land for Sale @ Rs. 1 Lakh per Cent (Negotiable). Direct Deal with Owner, ✆ 9640068838.

■ Besides Dollars Devine Club, Near Renigunta Junction 0.18 & 0.07 Cents Land for Sale @ Rs. 1 Lakh per Cent (Negotiable). Direct Deal with Owner, ✆ 9182461178.

■సూళ్లూరుపేట నేషనల్ హైవే-5 ఆనుకొని Opp. తారకరామ Textile Park ఎంట్రన్స్‌కు దేరువలో సత్యంజీ నగర్ అప్రూవ్డ్ లే అవుట్ నందు 50 అం॥ కమర్షియల్ ప్లాటు (Car Home ప్రక్కన) అమ్మకానికి కలదు. సంప్ర.9884632183,7358709743.

LEASE

■నాయుడుపేట పాత MRO ఆఫీసు ఎదురుగా దక్షిణం 60ft రోడ్డుకు 59 అడుగుల వెడల్పు మరియు ఉత్తరం 30ft రోడ్డుకు 78అడుగుల వెడల్పుతో 66అం॥ కార్నర్ Plot లో బ్యాంకులకు,ఆఫీసులకు, సూపర్ మార్కెట్‌లకు గాని, ఇతర షోరూంలకు అనుకూలంగా కట్టి లీజుకు ఇవ్వబడును. సంప్ర. 8500283095.

LEASE / RENT

■ తిరుచానూరు రోడ్డు జయనగర్ రోడ్డు నెం.1 లో 35 సం. నడుపుతున్న విద్యాసంస్థను లీజు కు గాని బాడుగకుగాని, అమ్మకము నకు గాని ఇవ్వబడును. ✆ 7207275555.

■ సర్వీస్ అపార్ట్‌మెంట్లు, హాస్టల్స్, హోమ్ స్టేలకు 3 ఫ్లోర్స్ బిల్డింగ్, 2 బెడ్ రూమ్‌లు కల 5 ఫ్లాట్స్ అద్దెకు ఇవ్వబడును. ✆ 8341880862.

■లాడ్జిలో డబుల్ బెడ్‌రూములు-4,డబుల్ బెడ్‌రూమ్స్- 5 A/c&Non A/cసౌకర్యములతోలీజ్& Rent కలదు. B.S.కాంప్లెక్స్,RTOచెక్‌పోస్ట్ ఎదురుగా, పెట్రోల్ బంక్ ప్రక్కన,రేణిగుంట. 9704582084.

PLOTS FOR SALE

■ చిగురువాడలో 52 అంకణముల విస్తీర్ణం గల వెస్ట్ ఫేస్ ప్లాట్ అమ్మబడును. కావలసినవారు సంప్రదించండి సెల్. 99084 23334.

■తిరుపతి బస్‌స్టాప్ నుండి 6K.M.నేరుగా రామచంద్రాపురం వెళ్లే రోడ్‌లో గల CPR, విష్ణు ప్రియ విల్లాస్ & కార్పొరేట్ అర్కాడ్, ఢిల్లీ పబ్లిక్, వెరిటాస్ సైనిక్ స్కూల్స్, ప్రముఖ Gate, Emeralds, శ్రీచైతన్య కాలేజీల సమీపాన C.రామాపురం వద్ద 100Feets రోడ్డుకు ఆనుకొని, 100%వాస్తు, కాంపౌండ్ వాల్, ఎలక్ట్రిసిటీ, డ్రైనేజీ, అందమైన మొక్కలు,Arch,BTరోడ్స్‌తో Tuda అప్రూవల్ లేఅవుట్‌లో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్స్‌అమ్మబడును. 9505502346.

■తిరుపతి ఏర్పేడుIIT,IISER,సిల్క్ డెవలప్ మెంట్ యూనివర్సిటీ,ఆడిదాస్ షూ కంపెనీ, సోమాని టైల్స్, సోలార్ ప్యానల్స్ కంపెనీలతో వేలాది ఉద్యోగావకాశాలు వస్తున్న నేషనల్ హైవేకు ఆనుకొనిCC/BTరోడ్స్,ఎలక్ట్రిసిటీ,గేటెడ్ కమ్యూనిటీతో తుడా అప్రూవ్డ్ ప్లాట్లు కలవు. 9848024768.

■కూరపాటి లేఔట్ నందు మున్సిపాలిటీ అప్రూవల్ గల 58 అంకణాల ప్లాటు (ఈస్ట్ ఫేసింగ్) అమ్మబడును. రెడ్డి భవన్ ఎదురుగా, మంగళం రోడ్, తిరుపతి. ✆ 97014 25835

■తిరుపతి,రామానుజపల్లికి గొల్లపల్లికి మధ్యలో, 150 బైపాస్ దగ్గర నాయకు ఇండ్ల వద్ద 34x55 ఈస్ట్ ఫేస్ రెసిడెన్షియల్ ప్లాట్ అమ్మబడును. 79815 78804, 83743 85226.

■హైదరాబాద్, ఇబ్రహీంపట్నం–జనహర్ష డ్రీమ్ సిటీ– 1 & 2లోని ప్లాట్లు అమ్మబడును. మరియు కొనబడును. సంప్ర: 9247266234, 8886972345

SHOP FOR SALE

■తిరుపతిలోని K.K.Street నందు గత 15 సం.లుగా నడపబడుతున్న A1 ఫ్యాషన్ రెడీమేడ్ షాప్‌ను ఇవ్వబడును. ఆసక్తిగలవారు సంప్ర: 9866 150 708.

■ Fancy Shop for Sale, Ready to Occupy with Stock, Fully Furnished SK Down, Korlagunta, Tirupati, Contact Cell: 63006 03427.

TO-LET

■ తిరుపతి ఎన్.జి.ఒ.కాలనీ, రామచంద్ర మిషన్ ఎదురు వీధి, 1st Floorలో అన్ని సౌకర్యాలతో ఉన్న 2 BHK ఇల్లు అద్దెకుగలదు. అద్దె రూ.14 వేలు శాకాహారులకు మాత్రమే ✆ 9849020208

■ Commercial purpose Independent House New Street,Near Jain Temple, South Facing, Ground Floor 1400 + Sft, Contact: 80083 88 780.

■ తిరుపతి, Old బాలాజీ కాలనీలో మొదటి అంతస్తులో 2 Bed Rooms గల ఇల్లు అద్దెకు కలదు. సంప్రదించండి సెల్: 9490 922 878.

■లీజు 15000 Sft. పాఠశాల భవనం, G+2, 8000 sft. గ్రౌండ్ శ్రీరామ్ నగర్ కాలనీ, పానగల్, శ్రీకాళహస్తి. ఫోన్ : 8848166145

WANTED

■ తిరుపతి, తిరుపతి పరిసర ప్రాంతాలలో 120 to 200 అం. కావలెను. డెవలప్ మెంట్ కొరకు ప్లాటు ఇవ్వదలచినవారు సంప్ర: 9700370552, 9515661900.

Services

FOR SALE

■ శ్రీ పద్మావతి అమ్మ హోల్‌సేల్ రైస్‌మార్ట్, తిరుపతి హోటళ్లకు, హాస్టళ్లకు హోల్‌సేల్ ధరలకు రైస్ సప్లై చేయబడును. 24 కారు నిజమైనా 25 Kg No.1 బియ్యం రూ.1125 మాత్రమే డోర్ డెలివరీతో సహా, మీరు వంట చేసిన తర్వాత నచ్చకపోతే రిటర్న్ తీసుకుంటాము. 9393600112, 7287817777.

■కొత్త కంప్యూటర్లు 16వేల-35వేల వరకు. 1సం. వారంటీతోఉద్యోగస్తులకు,ITపేయర్స్‌కు50%ఇన్‌స్టాల్ మెంట్స్,సెకండ్స్‌కంప్యూటర్లు, ల్యాప్‌టాప్స్ అమ్మబడును.సర్వీసింగ్ చేయబడును.పాతవి అప్‌గ్రేడ్ కొనుబడును.S.V.కంప్యూటర్స్,తిరుపతి, 8317509381.

బంగారం కొనబడును

■బ్యాంక్ మరియు ఫైనాన్స్ కంపెనీలలో కుదువపెట్టిన బంగారం విడిపించి కొనబడును. గ్రాము ధర రూ.5100. సంప్ర: 9700312403, 9398394289.

OLD AGE HOME

■ శ్రీ పద్మావతి వృద్ధాశ్రమము, అలిపిరి రోడ్డు, తిరుపతి, పుట్టినరోజు,పెళ్ళిరోజు, పెద్దల జ్ఞాపకార్థం రోజు, అన్నదానం చేసి దరిశార్దులు కండి, వృద్ధాశ్రమం నిర్మాణంలో దాతల పేర్లు, కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం గదులపైన పేరు వేయబడును. వృద్ధాశ్రమాలకు బియ్యము, నిత్యావసర సరుకుల వితరణ చేయు వారికి ఆదాయపు పన్ను సెక్షన్ 80జి, ప్రకారం మినహాయింపులు కలదు. సంప్రదించండి: 9666045442, Mother Theresa Girijana Seva Trust, UBI A/c No. 181911100001024, IFSC Code: UBIN: 0818194.

ASTROLOGY

■ICAS వైవాహ్, జ్యోతిష్యం, వాస్తు, హస్తరేఖ, నాడీ జ్యోతిష్యం సర్టిఫైడ్ డిప్లమో కోర్సులు, ఆన్‌లైన్ నేర్పబడును. తేది.12-02-23, ఫోన్ : 99666 68659, www.icasindia.org

BUSINESS SERVICE

BUSINESS OFFER

■పర్మినెంట్ బిజినెస్ పర్మినెంట్ పెట్టుబడిలోనే లైఫ్ టైమ్ మాస్టర్ ఫ్రాంచైజ్ లీడింగ్ మల్టీ బిజినెస్ డైలీ సపోర్ట్+ట్రైనింగ్+మంచి భవిష్యత్తు + ఆదాయం +15 సం॥ల అనుభవం. ఫోన్ : 9908743803

■Invest in Trading with small amount and get daily returns, 100% security. Ph: 8317689472

MARRIAGE SERVICES

వధువు కావలెను

■ రెడ్డి 29yrs/5'.11' బిజినెస్ చేస్తూ సం.కు 10 లక్షలు సంపాదిస్తూ 2 కోట్ల ఆస్తి గల వరుడుకు రెడ్డి, యాదవ కులంలో కుజ దోషం కల్గిన వధువు కావలెను. ✆ 7893470717.

HEALTH CARE

CARDIOLOGY

■డా॥సి.వెంకటరమణ,M.D,D.M(కార్డియాలజీ),ప్రముఖ గుండె వైద్య నిపుణులు,సంపూర్ణ గుండెచికిత్స,2డిఎకో,చిన్నపిల్లలగుండె స్కానింగ్, ఆంజియోగ్రామ్,ఆంజియోప్లాస్టీ,వెంటిలేటర్ సదుపాయం,24గం॥ఇంటెన్సివ్‌కేర్‌సదుపాయం. APSPDCL,గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీ ఇంబర్స్‌మెంట్ సౌకర్యం. గుండెకు సంబంధించిన ఏ సమస్యకైనా సంప్ర:వెంకటరమణ గుండె &మెటర్నిటీహాస్పిటల్,10-3-206/ఎ3/ఎ,రెడ్డి&రెడ్డి కాలని,తిరుపతి,9490109100,0877-2258188.

CHEST PHYSICIAN

■డా॥సి.తిరుమల,MD(చెస్ట్)శ్రీబాలాజీ‌నర్సింగ్‌హోమ్ & చెస్ట్‌హాస్పిటల్,శ్వాసకోశవ్యాధులనిపుణులు. ఆస్తమా, ఆయాసం, నెమ్ము, దగ్గు, TB, కోవిడ్ సమస్యలకు సంప్ర:రెడ్డి &రెడ్డి కాలని,తిరుపతి, 9441174811.

■డా॥ ఎస్.సుబ్బారావు, MD (చెస్ట్) ఊపిరితిత్తుల వ్యాధులనిపుణులు. 24గం. అత్యవసర సేవలు, రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. S.V.ఆర్థో & చెస్ట్ హాస్పిటల్,రెడ్డి&రెడ్డి కాలని,కళ్యాణి జ్యువలరీ వీధి,తిరుపతి, 0877-2254208, 9441486168.

DIABETOLOGIST

■ డా॥ డి.యస్.రెడ్డి, సీనియర్ కన్సల్టెంట్, షుగర్, థైరాయిడ్, బి.పి, జ్వరాలు, అత్యాధునిక ల్యాబ్ రేటర్, ఇ.సి.జి, పాదముల పరీక్షలు కలవు. డి.యస్.ఆర్.డయాబెటిస్ సెంటర్, అన్నమయ్య సర్కిల్, R.C.రోడ్, తిరుపతి, 0877-2241071.

■ షుగర్,నరాలు, రక్త పరీక్షలుప్రతిరోజు 12 -3P.M వరకు100లకే చేయబడును. డా.వి.కోటేశ్వర రావు, తిరుపతి,డయాబెటీస్‌సెంటర్,భవానీనగర్,Opp. ఆంజనేయస్వామిగుడి,TPT, 984924 7061,2288555.

■డా॥ పి.కృష్ణప్రశాంతి, M.D., సీని యర్ ఫిజీషియన్ &షుగరు వ్యాధి నిపుణురాలు, జ్వరములు, డయాబెటిస్ (షుగర్), బి.పి, థైరాయిడ్, కాళ్ళవాపులు, దీర్ఘకాలిక వ్యాధులకు,గర్భిణీ స్త్రీలకు వచ్చు మెడికల్ వ్యాధులకు చూడబడును. హర్షితహాస్పిటల్, రెడ్డి&రెడ్డి కాలనీ, తిరుపతి, 0877-2251116, 2255357, 9849184990.

DIAGNOSTIC CENTER

■మెడలైఫ్‌డయాగ్నొస్టిక్ సెంటర్, రెడ్డి&రెడ్డి కాలని, తిరుపతిలో అన్నిరకాల మాస్టర్‌హెల్త్‌చెకప్,డయాబెటిక్ ప్యాకేజీలు,థైరాయిడ్, లివర్, కిడ్నీ,జ్వరాలకు హార్మోన్లు, విటమిన్లు, రక్త, మూత్రపరీక్షలు, డిజిటల్ ఎక్స్‌రే, ఇసిజి,అల్ట్రాసౌండ్‌స్కాన్,2డిఎకో,ఐయూసీ,డయాబెటిక్‌పుటేపరీక్షలసదుపాయంకలదు. 9666138962.

EYE CARE CENTRE

■డా.P.A.S.చలపతిరెడ్డి,MS(Oph).డా. I.Thanusha M.S(Oph), సప్తగిరి ఐ కేర్ సెంటర్, TML Bypass Rd,TPT,కంటి వైద్యనిపుణులచే కంటిపరీక్షలు,ఆపరేషన్లు&ఐర్స్ టెక్నాలజీతో పవర్ అద్దాలు వాడుచున్న వారికి లాసిక్ లేజర్ చికిత్సచేయబడును.వీరు(మదురై),Bangalore, Hyd, చెన్నైలోప్రత్యేక శిక్షణపొందినారు.(Govt. Eomp's కుడీఇంబర్స్‌మెంట్Insurance&(EHS)ఆరోగ్యశ్రీ 2280488, 9849012366,Time:9.30A.M-8P.M.

నాలుగులైన్ల ప్రకటనకు రూ. :375/-
అదనపు లైనుకు రూ. : 90/-
Contact
9705444178
9951602970

GASTROENTEROLOGIST

■ డా. S.హరినాథరెడ్డి, M.S, FMAS., FAIS., సీనియర్ ల్యాపరోస్కోపిక్&జనరల్‌సర్జన్,ఎన్‌డోస్కోపిస్ట్ ,కడుపునొప్పులు,అపెండిక్స్,గాల్ బ్లాడర్ లో రాళ్లు,హెర్నియా,హైడ్రోసీల్, థైరాయిడ్,రొమ్ముగడ్డలు, గర్భాశయ & అండాశయ గడ్డలు, డయాబెటిక్ ఫుట్ (పాదముల)సమస్యలన్నింటికి చికిత్స & ఆపరేషన్లు చేయబడును. హర్షిత హాస్పిటల్, రెడ్డి&రెడ్డి కాలనీ, తిరుపతి, 0877-2251116, 2255357, 9849184990.

NEUROLOGIST

■డా.ఇ.నిరంజన్‌బాబు,M.D(Med),D.M(Neuro) పక్షవాతం(Strokes),I.C.U(24hrs)ఫిట్స్(మూర్ఛ)తలనొప్పి,మైగ్రేన్,తలతిరుగుట, తిమ్మిర్లు,మెడ, నడుము,కండరాలనొప్పులు.సంప్ర: సాయినారాయణ న్యూరో&మెటర్నిటీ, DBR హాస్పిటల్ వెనుక, కొర్లగుంట,తిరుపతి, ✆ 9494403825.

■డా॥M.సుధాకర్‌రావు M.D(Gold Medalist) D.M. (Neurology) అన్ని రకముల మెదడు, వెన్నుపూస,నరముల జబ్బులు చూడబడును, సుధాకర్ న్యూరో కేర్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి,0877-2250600,9949916060.

RHEUMATOLOGY

■డా.పి.దామోదరం,MD,DM(NIMS)రుమటాలజిస్ట్–కీళ్ళవాతం నిపుణులు,శుభోదయ రుమటాలజి సెంటర్,Opp. SBH Bank, జయనగర్, తిరుపతి,9391344644, 9704582045.

PERSONAL CARE

CHANGE OF NAME

■I,Shaik Zameelabegum W/o ShaikZafrulla R/o 3-26-A,GangammaGudiVeedhi,N.S.Peta Punganur-517247, Chittoor Dist, A.P. have changed my name to Shaik Jameela Bee for all purposes.Old Name: Shaik Zameela begum, New Name:Shaik Jameela Bee.

Wanted

■తిరుపతిలోని శ్రీనివాసా స్పేర్‌పార్ట్స్ షోరూం నందు పనిచేయుటకు డిగ్రీ అర్హత కల్గిన యువతులు (Female) కావలెను. ఆకర్షణీయమైన జీతం, ✆ 7032031292.

■ గౌతమ్ దంతవైద్యశాల నందు పనిచేయుటకు అసిస్టెంట్స్ కావలెను. అర్హత:10th/ఇంటర్ డిగ్రీ /ANM/GNM. సంప్ర: 1st ఫ్లోర్, శ్రీదేవి కాంప్లెక్స్ ఎదురుగా,తిలక్‌రోడ్డు,తిరుపతి, 9642345964.

■ Hita Infra Project కంపెనీలో పనిచేయుటకు Female Accountant Cum Receptionist కావలెను. Qua: Degree, Good Comunication Skills, Cont: 7888818282, 9488874724

■Wanted Teachers and Accountant CBSE Curriculum, Fluency in English is must, Spot Appointment, Mangalam, Tirupati, Contact Cell: 9492056843.

■భువనీ వెహికల్ ఫైనాన్స్‌లో పనిచేయుటకు కావలెను. Business and Collection Executives-4 (M), Any Degree P/F, Office Admin-2 (F), Any Degree (Computer Knowledge), Location: Tirupati (District), ✆ 9493796139, 8712244405.

■ ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు వర్కర్స్, హౌస్ కీపింగ్ లేడీస్ అండ్ జెంట్స్ కావలెను. భోజనం & అకామిడేషన్ కలదు. ✆ 9515488473, 7993135587.

■తిరుపతిలోని ప్రముఖ రెస్టారెంట్ నందు అనుభవం గల సర్వర్స్ కావలెను, జీతం: 13,000, భోజనం & వసతి సౌకర్యం కలదు. ✆ 9705678604.

■ Wanted a Reputed PlywoodCompany, Tirupati, Require Marketing Sales Manager, Send Resume to ganeshkumar @youvply.com,✆ 9248000151.

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ తిరుపతి ఆఫీసులో మార్కెటింగ్ రంగంలో పనిచేయుటకు SVIMS, TTD, RTC,రైల్వే, R&B, RTO, A.P. టూరిజం నందు Retd, VRS తీసుకున్న స్త్రీలు, పురుషులు కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్స్ కలవు. ✆ 9642 000 499.

■ పాకాల, దామలచెరువు పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Age 40 yrs లోపు, Q: 10th ఎత్తు 5.5 సెల్: 80744 32909

■తిరుపతి లోని ప్రముఖ Jewellery Showroom నందు పనిచేయుటకు Salesman మరియు Billing Staff కావలెను. ✆ 77024 96916.

■తిరుచానూరు–పద్మావతిపురం బోటిక్ షాపులో మెయింటనెన్స్ చేయుటకు అనుభవం కల్గిన అమ్మాయి వెంటనే కావలెను. Duty Time 9 A.M to 7.30 P.M వరకు. 9966129199.

■Wanted Teachers for Pre Primary, Primary and Higher Clases (All Subjects) & Coordinators in a reputed School of Renigunta. ✆ 9032008952.

■ ప్రముఖ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ నందు లారీ నడుపుటకు అనుభవం కల్గిన హెవీ లైసెన్స్ కల్గిన డ్రైవర్లు కావలెను. సంప్రదించండి సెల్. 7569265562.

■తిరుపతి, తిరుమలలో పనిచేయుటకు సెక్యూరిటీ ఆఫీసర్,సెక్యూరిటీగార్డ్స్,సెక్యూరిటీ కమ్ డ్రైవర్ & స్టీవార్డ్స్, హౌస్ కీపింగ్, క్లీనింగ్ స్టాఫ్ Male/ Female కావలెను.9100518607, 9052790021.

■నెల్లూరు,ఒంగోలు మరియు తిరుపతి Eicher Generators నందు సర్వీస్ టెక్నీషియన్స్ కావలెను.అర్హత: ఐ.టి.ఐ, డిప్లమో. బయో డేటా వివరములు vnnpower-solutions @gmail.com కు పంపగలరు.

■త్రివేణి హోం కేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొడానికి వర్కర్స్ / నర్సులు కావలెను.ఫ్రీవసతి+భోజనం.జీ.20K. ఏజెంట్స్ కమీషన్ 5K , Ph: 9848597888.

■NRI తల్లిదండ్రులను, వృద్ధులను వారి ఇంటి వద్దే ఉండి చూసుకొనుటకు, ఆయాలు, కేర్‌టేకర్స్ M/F హెల్పర్లు కావలెను. Salary 14-20K వసతి + భోజనం కలదు. ✆ 91608 35559, 78158 35561

■Security Wanted in TADA for MNC 13500 Net Salary, ESI, PF, Free Food, Free Transport, Paid Room. Ph : 8826200216, 8247563231.

■VIP's ఇంట్లో పేషెంట్‌ను చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, Rmp Dr. Q:5th- డిగ్రీ. 10-30 వేల జీతం, భో+రూ ఫ్రీ, Hyd, 7993583999

■మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారాని 83500/– సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 8573838520, 9059633520

■ప్రముఖ రియల్ ఎస్టేట్ తిరుపతి ఆఫీసులో టెలీ కాలర్స్+C.R.O's(CustomerRelation Officers) గా పనిచేయుటకు Ladies మాత్రమే కావలెను. జీతం+ఇన్సెంటివ్స్ కలవు. ✆ 7799412641.

■పార్ట్‌టైం జాబ్స్,మా సంస్థలో పనిచేయుటకు ఉ.9 గం.- మ.2 గం.ల వరకు & సా.5 గం.-రా. 10గం.వరకు పనిచేయుటకు అబ్బాయిలు & అమ్మాయిలు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Sri Venkateswara Galaxy Medical Distributors Pvt Ltd. 22-2-152, Bhupal Housing Colony, Beside State Bank of India, Near Gangaram Function Hall, Karakambadi Road,Tirupati,99497 60077, 9966521536.

■తిరుపతిలోని ప్రముఖ ఎలక్ట్రానిక్ షోరూంలో పనిచేయుటకు Exp. Sales Executives Male-3, Female-2, Sal:15K to 20K, Technician Helpers-5, Showroom Helpers-5 Sal: 10K to 12K, ✆ 8008 8033 16.

■ Wanted Teachers, Nursery, LKG, UKG and 1st to 10th all Subjects Teachers and Clerk. ✆ 9959335296, 8125402681.

■తిరుపతి, మదనపల్లి ఏరియాలో పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను.అనుభవం 1సం. జీతం: 20వేలు,12గం. డ్యూటీ. ✆ 9848754999.

■తిరుపతి శ్రీ సాయి పద్మ సూపర్ మార్కెట్ నందు పనిచేయుటకు క్యాషియర్-2 (M/F) బొలెరో డ్రైవర్ , హెవీ లైసెన్స్ గల లారీ డ్రైవర్ కావలెను. ✆ 970 450 0005.

■తిరుపతిలోని కొత్త (New) మెడికల్ షాపులో పనిచేయుటకు అనుభవం కల్గిన యువతీ, యువకులు కావలెను. జీతం: 8,000-15,000,✆ 9399928725, 9504444889.

■Airport Ground Staff &GroundHandling, Ramp Services Loaders Available, S:15 to 22K P.M, Q:10th, Inter, Any Degree P/F, Diploma, ITI Required, ✆ 8712390905.

■Wanted Teachers, Co ordinator, Care Takers and Security Man, Aayamma for a Pre School in Tirupati, Contact: 8125487777.

■ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్స్ పై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేల వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059508586

■విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, డోర్స్ డ్రైవర్-3, హెల్పర్స్-5, జీతం: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44646.

■ఇంటి దగ్గర ఉండి మా కంపెనీ బల్బులు ఫిట్ చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000-20,000 వరకు జీతం. మరిన్ని వివరాలకై సంప్ర:। 7815811791

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో కొన్ని ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలను పరిశీలించి వాటిని ప్రతిస్పందించాల్సింది. మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్రియ చేసే వాటికి ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.